

# గల్లీకో బెల్ట్!

* విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు
* శరామామూలుగానే వ్యవహరిస్తున్న అధికారులు
* అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు
* బెల్ట్‌షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటున్న మహిళలు



జైపూర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

ఏ గ్రామాన చూసినా విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలిశాయి. ప్రభుత్వాలు ఏదైనా మద్యం ద్వారానే అధికరాబడిగా వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉంటే మద్యం దుకాణాల నుంచి బెల్ట్‌షాపు నిర్వాహకులు కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. జైపూర్ మండలంలోని ప్రతిగ్రామంలో అనాధికార మద్యం (బెల్ట్)దుకాణాలు యధేచ్ఛగా కొనసాగుతుండగా సంబంధిత అధికారులు మాత్రం మాములుగా తీసుకుంటూ ప్రోత్సహిస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. రెక్కడితే గానీ డొక్కాడని పేద ప్రజలు ప్రతి రోజు సంపాదించిన దానిలో అధికభాగం మద్యంకు బానిసై బెల్ట్‌షాప్‌ల్లో మద్యం సేవిస్తూ ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, అనారోగ్యం బారిన పడుతున్నారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2లో..






# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 4, అక్టోబర్ 2025


## ప్రతి ఒక్కరూ ఎన్నికలకు పూర్తి సంసిద్ధమై ఉండాలి

* విధుల్లో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి
* గంజాయి, మాదకద్రవ్యాలను జిల్లాలో రూపుమాపే దిశగా కృషి చేయాలి
* బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ
* జిల్లా ఎస్పీ అచల్ మహాజన్



బజార్‌హత్నూర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ అచల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రతతో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పూర్తిగా పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి కేసుల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సు లేకుండా ఉండాలని తెలిపారు. కేసులో దర్యాప్తు, నేర పరిశోధన పై పురోగతి సాధించాలని, నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా నివేదికలను పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. రానున్నది ఎన్నికల సమయం మిగతా 2లో..

## బెల్లంపల్లిలో ఆక్రమణను అడ్డుకున్న సింగరేణి అధికారులు

బెల్లంపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

బెల్లంపల్లి పట్టణంలోని 31వ వార్డుకు సంబంధించి సౌత్ క్రాస్ ఏరియా, పద్మశాలి భవనానికి దగ్గరలో ఉన్నటువంటి మైన్ ఖాళీ స్థలాన్ని కొంతమంది వ్యక్తులు ఆక్రమణ చేయడానికి ప్రయత్నించగా, మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఆదేశాను ప్రకారం సింగరేణి ఎస్టేట్ అధికారులు, సింగరేణి సంబంధిత అటవీశాఖ మరియు ఎస్ అండ్ పిసి (సెక్యూరిటీ) అధికారులు అడ్డుకున్నారు. అంతేకాకుండా మిగతా 2లో..



## మద్యం మత్తులో డ్రైవింగ్..

* ఐదుగురిని ఢీ కొట్టిన ఏఈ
* కేసు నమోదు చేసిన పోలీసులు



బెల్లంపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త

మద్యం మత్తులో అతివేగంగా ఒక వ్యక్తి కారు డ్రైవింగ్ చేసి దసరా వేసుకల్లో జమ్మి చెట్టు వద్ద పూజలు చేస్తున్న వారి మీదుగా దూసుకు వెళ్ళాడు. ఈ సంఘటనలో ఇద్దరి వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదిలాబాద్ లోమున్సిపల్ ఇంజనీర్ గా పని పోలంపల్లి అరుణ్ కుమార్ అనే వ్యక్తి గ్రామ సమీపంలో ఉన్న తమ ఫామ్‌హౌస్‌లో మద్యం సేవించి తన కారును అతి వేగంగా నడుపుకుంటూ ఆకెనపల్లిలో అతని అత్తగారింటికి వెళ్తున్నాడని తెలిపారు. బుచ్చయ్యపల్లి గ్రామ కూడలివద్ద దసరా ఉత్సవాల్లో భాగంగా జమ్మిచెట్టుకు గ్రామస్థులు పూజలు చేస్తున్నారు. కారు అతివేగంగా వచ్చి వారిని ఢీకొట్టు కుంటూ వెళ్ళాడు. గమనించిన స్థానికులు అక్కడ ఉన్న చిన్న పిల్లలను నెట్టి వేశారు. ఈ సంఘటనలో బుచ్చయ్యపల్లికి చెందిన పందుల రాజు, మిగతా 2లో..

## గాంధీ చూపిన మార్గంలో నడుద్దాం

* జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడుద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలలో పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, అహింసా మార్గం ద్వారా స్వాతంత్రం సాధించడంలో యావత్ ప్రపంచానికి స్పూర్తి దాతగా నిలిచారని అన్నారు. మహాత్మా గాంధీ స్ఫూర్తితో సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని మిగతా 2లో..



# గల్లీకో బెల్ట్!

(మొదటిపేజీ తరువాయి)

మండల కేంద్రమైన జైపూర్, ఇందారం గ్రామాల్లో మాత్రమే మద్యం దుకాణాలను అబ్కారీ శాఖ ఏర్పాటు చేయగా, గ్రామాల్లోని ప్రతి షాప్ బెల్ట్‌షాప్‌లుగా మందు బాబులకు సేవలందిస్తూ అందినకాడికి దోచుకుంటున్నాయి.

### బెల్ట్‌షాప్ యజమానులకు మద్యం అరువు...

మద్యం టెండర్‌లలో వైన్‌షాప్ దక్కించుకున్న యజమానులు ఆయా షాప్‌ల పరిధిలో బెల్ట్ దందా నిర్వహిస్తున్నా బెల్ట్‌షాప్‌ల నిర్వాహకులకు మద్యాన్ని ఎక్కువ మొత్తంలో అరువు ఇస్తూ తమ టార్గెట్‌లను రీచ్ అవుతున్నట్లు తెలుస్తుంది. ఈ తతాంగానికి సంబంధిత శాఖ అధికారులు ప్రోత్సాహం చేస్తున్నారని బహిరంగ చర్చ జరుగుతుంది.

### కొనేది ఎం.ఆర్.పి కి.. అమ్మేది అధిక ధరలకు..

సదరు బెల్ట్ షాపు నిర్వాహకులు వైన్‌షాప్‌ల వద్ద ఎం.ఆర్.పి ధరలకే అధిక సంఖ్యలో మద్యం కొనుగోలు చేస్తూ క్వార్టర్‌కు 20 నుంచి 30 రూపాయలు అదనంగా వసూలు చేస్తూ మందుబాబుల జేబు లకు చిల్లు పెడుతున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు అధికంగా కొనుగోలు చేసే మధ్యాన్ని మాత్రమే అధికంగా విక్రయిస్తుతున్నారు.

### లూస్ మద్యం అమ్మకం....

నైంటీ, క్వార్టర్, హాఫ్, ఫుల్ బాటిల్‌లు మద్యం ప్రియులకు అందుబాటులో ఉన్నాయి. మద్యం దుకాణాల వద్ద అన్నీ రకాల సీసాలు సీల్ తోనే వస్తాయి, కాగా బెల్ట్‌షాప్‌లలో లూస్ మద్యం అమ్ముతున్నారు. ఫుల్ బాటిల్లు సీల్ ఓపెన్ చేస్తూ, కల్తీ చేస్తూ బెల్ట్ దుకాణ దారులు అక్రమ మార్గం లో సొమ్ము చేసుకుంటు న్నారు. కల్తీ మద్యం వల్ల మద్యం ప్రియుల ప్రాణాలు గాలిలో కలిసే అవకాశం ఉంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి బెల్ట్ దుకాణాలను నిర్మూలించి పేద ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఎంతో ఉంది.

# గాంధీ చూపిన మార్గంలో నడుద్దాం

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శివకుమార్, తహసిల్దార్ రియాజ్ అలీ, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలి..

ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా సబ్ జైల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ప్రేమ్ కుమార్‌తో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గంలో ఉద్యమించి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని, ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని, గాంధీజీ చూపిన మార్గంలో నడవాలని తెలిపారు. క్షణికావేశంలో చేసిన పొరపాట్లకు వలన కుటుంబానికి దూరంగా ఉండి శిక్షలు అనుభవించడం జరుగుతుందని, భవిష్యత్తులో అహింసా మార్గంలో నడిచి సమాజ సేవకు ముందుకు రావాలని తెలిపారు. జైలులో ఖైదీలకు మెరుగైన వసతులు కల్పించాలని జైలర్‌కు సూచించారు. అనంతరం ఖైదీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సి.ఐ. బాలాజీ వరప్రసాద్, డిప్యూటీ జైలర్ వెంకటేశ్వర్లు, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో డ్రైవింగ్..

(మొదటిపేజీ తరువాయి)

జంబోజి రాజుకుమార్‌లకు తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయ్యాలయ్యాయి. బాధితులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అరుణ్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.

# బెల్లంపల్లిలో ఆక్రమణను అడ్డుకున్న సింగరేణి అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

ఈ స్థలములో నిర్మించుకున్న ఆక్రమణలను బ్లేడు ట్రాక్టర్ ద్వారా తొలగించి భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలు జరగకుండా మొక్కలు నాటారు. ఈ విధమైనటువంటి దురాక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సింగరేణి యాజమాన్యం ఉపేక్షించబోదని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ తెలియజేశారు.

# ప్రతి ఒక్కరూ ఎన్నికలకు పూర్తి సంసిద్ధమై ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి గ్రామాన వీపీఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకొని, ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ క్రైమ్, డిజిటల్ ఫ్రాడ్, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలుగు అనర్ధాల పై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. యువత, మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలు చెడు వ్యసనాల బారిన పడకుండా, చదువు పై ఉన్న ఆవశ్యకతను తెలియజేసే ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సిఐ ఏ వెంకటేశ్వరరావు, బజార్‌హత్నూర్ పోలీస్ స్టేషన్




సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్ (జి)లో ఆర్ఎస్ఎస్ పథ సంచలన్

**నర్సాపూర్ (జి), అక్టోబర్ 3, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గురువారం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకర్తలు భారీ పథ సంచలన్ నిర్వహించారు. దసరా పండుగ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పథ సంచలన్ కార్యక్రమంలో స్వయం సేవకులు భారీగా పాల్గొన్నారు. క్రమ పద్ధతిలో, కాషాయ జెండాతో నిర్వహించిన పథ సంచలన్ గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.

## మహిళల రక్షణే పోలీస్‌శాఖ తొలి ప్రాధాన్యత

**- చట్టాలపై షీ టీం ద్వారా జిల్లాలో అవగాహన సదస్సుల నిర్వహణ**

**- జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



**ఆసిఫాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని, విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం, భరోసా టీం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో హింసకు గురయినట్లయితే షీ టీంని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీంలు పనిచేస్తున్నాయని, ఆసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్ నగర్ డివిజన్ 8712670565, డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**లక్ష్మణచాంద, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని పీచర సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 1:00 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని దీనిని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

**కెరమెరి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కెరమెరి సబ్స్టేషన్ పరిధి కెరమెరి ఫీడర్‌లో నేడు శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మూడు గంటల పాటు 33 కెవి ఫీడర్ మరమత్తుల, కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భీమ్ వర్ధన్ సభకు ఆహ్వానం

**కెరమెరి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

ఈనెల 7న నిర్వహించనున్న ఆదివాసీల ఆరాధ్య దైవం అమరజీవి కొమరం భీం వర్ధంతి సభకు కొమరం భీమ్రావు మనుమడు కొమరం సోని రావు ఆదివాసి నాయకులతో కెరిమెరి మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం ఆయన కుమారుడు రిజ్వాన్‌ను స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కొముంరం భీం వర్ధంతి పోస్టర్‌ను ఆవిష్కరించారు. వీరి వెంట నిషాని మాజీ సర్పంచ్ అంబారావు అన్నారు.



## యువత చూపు బీజేపి వైపు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేటి యువత బీజేపీలో చేరడానికి ముందుకు వస్తున్నారని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్, సీనియర్ నాయకులు అరిగెల నాగేశ్వర్రావ్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో మండలంలోని మానిక్ గూడ, అడ గ్రామాల నుండి సుమారు 50 మంది యువత అతని ఆధ్వర్యంలో పార్టీ తీర్థం పుచ్చుకొన్నారు. ఈ సందర్భంగా వారికి పార్టి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపి అభ్యర్థులను భారీ మెజార్జితో గెలిపించేలా కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో బీజేపి ఎప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దీపక్గావ్, ప్రసాద్ గౌడ్, వైద్య వెంకన్న, మాటూరి జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన రథోత్సవం వేడుకలు

**లక్ష్మణచాంద, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

11 రోజులుగా నిర్వహిస్తున్న రథోత్సవ వేడుకలు ముగిసాయి. మండల కేంద్రంలోని పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకలు బుధవారంతో మిగితాయి. 11 రోజులు ఒక్కో రోజు ఒక్కో వాహనంపై శ్రీ వేణుగోపాల స్వామి ఊరేగారు. గురువారంతో రథోత్సవ వేడుకలు ముగిసినట్లు ఆలయ పూజారి మాధవ్ తెలిపారు. 11 రోజులుగా అంగరంగ వైభవంగా రథోత్సవ వేడుకలు జరిగాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.







# మహాత్మాగాంధీ చూపిన అహింస మార్గం స్ఫూర్తిదాయకం

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం స్ఫూర్తిదాయకమని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అహింస, శాంతి మార్గాలతో ఉద్యమించి స్వాతంత్రాన్ని సాధించారని తెలిపారు. మహాత్మ ఆచరించి చూపిన అహింస, శాంతి, సత్యం మార్గాలు అందరికీ ఆచరణీయమని తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో గురువారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సంతోష్ కుమార్ ఆర్ఐ పవన్ నాయక్‌లు మహాత్ముడికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహనీయుల ఆదర్శాలను పాటిస్తూ యువత సన్మార్గంలో నడవాలని సూచించారు. స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెవంత, విశ్వాస్ అక్బర్ షా, శంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలో గురువారం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలులు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపించిన సత్యం, అహింస మార్గం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమములో వివిధ పార్టీల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

**లక్ష్మణచాంద, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం గాంధీ జయంతి నిర్వహించి సందర్భంగా పలు గ్రామాలలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

## అంగరంగ వైభవంగా దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని పలు గ్రామాలలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్రలు ఘనంగా నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల లో భాగంగా మహిళలు చిన్నారులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన మహా ప్రసాదం నిర్వహించారు. ఈ నిమజ్జన శోభాయాత్రలో మహిళలు మేళతాళాలు, బాజా భజంత్రీలు, నృత్యాలతో ఆనందోత్సాహంగా సాగింది. శోభా యాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంన్నారు.

**లక్ష్మణచాంద, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

లక్ష్మణచాంద మండలంలోని పీచర, ధర్మారం, పొట్టపెల్లి గ్రామంలో గురువారం రోజున భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జనాలు జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి కోలాటం, దాండియా నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం సాయత్రం వరకు కొనసాగింది. నిమర్జనం సందర్భంగా పీచర మాజీ ఎంపీటీసీ దుర్గామాత కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## ఘనంగా కెవిపిఎస్ 28వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

కెవిపిఎస్ 28వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కెవిపిఎస్ కార్యాలయంలో ఆ సంఘము జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర చరిత్రలో ఇంకా దళిత గిరిజనులపై వివక్షత కొనసాగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాజ్యాంగ పీఠికలో ఉన్న ప్రాథమికమైన హక్కులను కూడా కాలరాస్తున్నారని ఆరోపించారు. బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో కుల నిర్మూలన, ఆత్మగౌరవం, సమానత్వం అనే నినాదంతో కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అనేక ఆందోళన పోరాటాలను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఏర్పడిన ఈ సంఘం 2500 మంది కార్యకర్తలతో సామాజిక చైతన్య సైకిల్ యాత్రలు సర్వేలు నిర్వహించిందన్నారు. అక్టోబర్ 2 నుండి 8 వరకు ఆవిర్భావ దినోత్సవం జరపాలని, సామాజిక ప్రస్థాన వేడుకలు నిర్వహించాలని, భవిష్యత్తులో దళితులపై జరుగుతున్న వివక్షత రూపాలపై ఆందోళన పోరాటాలను ఉదృతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా నాయకులు దుర్గం పవన్, వడ్లూరి మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గేడం టికానంద్, గోడిసెల కార్తీక్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమ చారి, నాయకులు శివరాం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు

**కెరమెరి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గురువారం టిఆర్ఎస్ బిజెపి పార్టీ కార్యకర్తలు డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉత్తం నాయక్‌ను కాంగ్రెస్ పార్టీలో సాధారణంగా ఆహ్వానించారు. సలావుద్దీన్ రాందాస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం కుసుం రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునీర్ అహ్మద్, మాజీ జడ్పిటిసి ఆత్రం లక్ష్మణరావు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## బుద్ధా సందేశాల స్ఫూర్తి ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం

**పెంచికల్‌పేట్, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామములో గురువారం ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవాన్ని బౌద్దులు, అంబేద్కరిస్టులు రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బుద్ధుడు మొదటిసారి భోధించిన రోజును గుర్తు చేసుకునే ఆధ్యాత్మిక దినం, సత్యం, అహింస, శాంతి, సమానత్వంకు ప్రతీక ధమ్మచక్ర ప్రవర్తన దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పిటిసి భక్తు రాంచందర్ మాజీ ఎంపిటిసి రాజన్న నాయకులు లహన్ రాజ్ నాగన్న కృష్ణ పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా పద్మశాలి కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం



**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 3, ప్రభాతవార్త**

విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని పద్మశాలి భవన కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పద్మశాలి కమ్యూనిటి హాల్ లో పద్మశాలి కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం అలెయ్ బలెయ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఏర్పాటు చేసినటువంటి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి కుల బంధువులు ఒకరికొకరు జమ్మిఆకు పంచుతూ ఆత్మీయ ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరై పలువురు పద్మశాలీల గురించి అభివర్ణించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. భావితరాలకు వారు చేసిన సేవలు గుర్తు ఉండాలని ప్రతి ఒక్కరు వారి సేవలపై అవగాహన కలిగి ఉండాలని పద్మశాలి కుల బాంధవులకు సూచించారు. సామల సదాశివ మాస్టారు, కొండ లక్ష్మణ్ బాపూజీలను సేవలను కొనియాడారు. పద్మశాలి లందరు ఐక్యమత్యంగా ఉండి అన్ని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకుందామని పలువురు పద్మశాలి భవన్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవన కమిటీ సభ్యులు సిందం చంద్రయ్య,రాష్ట్ర నాయకులు నల్ల కనకయ్య రాపెల్లి సదానందం,కొంగ సత్యనారాయణ, గుల్లపేల్లి ఆనంద్,గుల్లపేల్లి నాగేశ్వరరావు, నూతి సుదర్శన్, గడదాసు మల్లయ్య, వడ్నాల వెంకన్న,అవదూత శ్రీనివాస్, దుబ్బు శంకర్, కొంపెల్లి సుదర్శన్,సిందం శ్రీనివాస్,పద్మ శాలి కుల భాంధవులు సుంక లింగ మూర్తి,కొప్పుల శంకర్, గడదాసు శంకరయ్య, ఒడ్డెపల్లి రామయ్య, దాసరి నారా యణ, నులిగొండ మొండి, బొద్దున సుదర్శన్, వనమల పుల్లయ్య,చిలుక లక్ష్మీ నారాయణ, మాచర్ల శ్రీనివాస్, వనమాల చంద్రశేఖర్, కొప్పుల శ్రీ శైలం, గడదాసు మల్లేష్, భోగ వెంకటేశం,అడెపు ఓం ప్రకాష్, మహిళ మణులు, గుల్లపేల్లి భారతి, గుల్లపెల్లి లావణ్య, రాపెల్లి సంధ్యా రాణి, చెన్నూరి సునీత, ఉమాదేవి, రమాదేవి



# పెట్రోల్ బంక్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**సారంగాపూర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండలంలోని స్వర్ణ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తక్కల రమణ రెడ్డి, మండల అధ్యక్షులు నరేష్‌తో పాటు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దసరా వేడుకలు





**ఆసిఫాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

దసరా వేడుకలను జిల్లా కేంద్రం ప్రజలు గురువారం వైభవంగా జరుపుకున్నారు. ప్రజలు నూతన వస్త్రాలను ధరించి మార్కండేయ ఆలయం, కేస్లాపూర్ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించారు. వీరాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రావణుడి బొమ్మను టపాసులతో కాల్చి దహనం చేశారు. అదేవిధంగా ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహించిన సంస్కృుతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా వారికి తెలిసిన కుటుంబ సభ్యులు, స్నేహితులతో జమ్మి ఆకు ఇచ్చుకుంటూ ఒకరికొకరు అలింగణం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేమనపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

మండలంలోని పలు విద్యుత్ సబ్ స్టేషన్‌ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వేమనపల్లి మండల విద్యుత్ శాఖ ఏఈ దీక్షిత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి 1 గంటల వరకు కిష్టంపేట నుండి వేమనపల్లి వచ్చే 33 కేవీ లైన్ మరమ్మత్తుల కారణంగా నీల్వాయి, వేమనపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అందుకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఫిజియోథెరపీ విద్యార్థికి సన్మానం

**లక్ష్మణచాంద, అక్టోబర్ 03, ప్రభాతవార్త**

ఫిజియోథెరపీ పూర్తి చేసిన విద్యార్థినికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండలంలోని చామన్‌పెల్లి గ్రామానికి చెందిన ఎక్కి రమ్య ఇటీవల బ్యాచిలర్ ఆఫ్ ఫిజియోథెరపీ పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం గ్రామంలో రమ్యను తాజా మాజీ సర్పంచ్ గంగాధర్ నాయకులు సుదర్శన్ ఘనంగా సన్మానించారు. ఫిజియోథెరపీ విభాగంలో మొట్టమొదటిసారిగా డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థిగా మా గ్రామానికి గర్వకారణం అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# మిత్రులకు సన్మాన కార్యక్రమం

**సారంగాపూర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త**



1993-1996 కు చెందిన నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బిఏ గ్రూప్ చెందిన మిత్రులు తమ మిత్రులకు సన్మానం చేయడం జరిగింది. ఇటీవల నిర్మల్ జిల్లా ఎస్.టీ.యు.టి.ఎస్. అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్.భూమన్న యాదవ్‌ను, టీ. ఆర్.టీఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన దర్శనం దేవేందర్‌ను, అదేవిధంగా జిల్లా ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు స్వీకరించిన ఎం.శంకర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన సుధాకర్, దేవేందర్‌లను, మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు స్వీకరించిన చింతామోహన్, రాందాస్‌లను, పిఎస్ హెచ్ఎంగా పదవోన్నతి పొందిన భూమన్న, భూమేష్‌లను మిత్ర బృందం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఉన్నతమైనదని, విద్యార్థులకు విద్యను భోదిస్తూ, సమాజ మార్పు కాంక్షిస్తూ, ముందు వేళ్ళువారు అని, తమకు ఇచ్చిన ఈ సన్మానం చాలా గొప్పదని, అందులో తాము మరింత భాద్యత పెంచిది అని తెలుపారు. ఈ సందర్భంగా మిత్రులు సన్మానం చేయడం మాకు ఎంతో ఆనందం గా వుందని, ఇది ప్రేమకు అనురాగానికి ఆత్మబంధం వంటిదని, స్నేహితులను కలుపుకొని వారితో నిరంతరంగా గడపడంతో మానసిక ఉల్లాసాన్ని లభిస్తుంది అని, తమ మంచి చెడులను స్నేహితులతో పంచుకోగలుగుతామని, స్నేహం అనేది ఒక అద్భుతమైన బంధమని, ఆ బంధానికి ఈ సన్మాన కార్యక్రమం నిదర్శనం అని తెలిపినారు. మరి ఒకరు మాట్లాడుతూ ఈ స్నేహం నిరంతరంగా కొనసాగాలని, దీని ద్వారా మనం కొన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించిన బ్రహ్మయ్య, నారాయణరెడ్డి మాట్లాడుతూ మనం విద్యను బోధించడం మన మొదటి బాధ్యత అని, గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి ప్రస్తుతం ఉన్నటువంటి ఆధునిక విద్యా బోధన అందడం లేదు అని, కాబట్టి మనం నిర్మల్ కేంద్రంగా జేఈఈ, ఐఐటి మొదలగు వాటి గురించి ఒక అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రతిపాదన తెలిపినారు. అందుకు మీరందరు సహకరిస్తే మనవారి మనం మేలు చేసినవరం అవుతాము అని తెలిపినారు. ఈ మిత్ర బృందంలో ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించినటువంటి వారు ఉన్నత స్థాయిలో ఉన్నటువంటి వారు ఉన్నారు. కాబట్టి సామాజిక సేవా కార్యక్రమం చేసినట్టుగా ఉంటుందని తెలిపారు.

# పీజీ సీట్లు పొందిన విద్యార్థులు 8వ తేదీలోపు సెల్ఫ్ రిపోర్టు చేయాలి

**- సిపి గెట్ ద్వారా మొదట విడతలో అవకాశం పొందిన విద్యార్థులు గమనించగలరు**

**- బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్**

**బెల్లంపల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త**



బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంఏ ఇంగ్లీష్, ఎంకామ్ పీజీ కోర్సులలో సిపి గెట్ ద్వారా మొదటి విడతలో సీటు పొందిన అభ్యర్థులు ఈనెల 8వ తేదీలోపు కళాశాలలో సెల్ఫ్ రిపోర్ట్ చేయాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. సీటు పొందిన అభ్యర్థులు ఒరిజినల్ టిసి, ఇతర విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్, సెల్ఫ్ రిపోర్టింగ్ ఫీజు ఆన్లైన్లో చెల్లించి అక్నాలెడ్జ్మెంట్ కళాశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది నెంబర్లు 9959269975, 9440937675లలో కళాశాలలో సంబంధిత పీజీ విభాగంలో సంప్రదించాలని కోరారు.